

తండోపతండాలుగా మంత్రి మల్లారెడ్డి పర్యటనలో పాల్గొన్న ప్రజలు, అభిమానులు



ప్రచారంలో నృత్యాలు చేస్తున్న మహిళలు



మూడుచింతలపల్లి మండలం ఆద్రాస్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి

# ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు..



మంత్రి మల్లారెడ్డి గెలుపు కోసం బోడుప్పల్ బంగారుమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

- అభివృద్ధిని చూసి ఓటెయ్యండి..
- ఓటు అడిగే హక్కు నాకే ఉంది
- ఎన్నికల ప్రచారంలో మంత్రి మల్లారెడ్డి
- భారీగా తరలివచ్చిన జనం
- ఉత్సాహంగా చిందేసిన కార్యకర్తలు
- వర్షంలోనూ జోరుగా ప్రచారం

శామీర్‌పేట, నవంబర్ 23: మేడ్చల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాను కాబట్టే ఓటు అడిగే హక్కు నాకే ఉందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం శామీర్‌పేట మండలంలోని బొమ్మ రాశిపేట, మూడుచింతలపల్లి మండలంలోని ఆద్రాస్‌పల్లి, ఉద్దెమర్రి, కేశ్వాపూర్, పోతారం, నారాయణపూర్, అనంతారం గ్రామాల్లో మంత్రి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రాగానే సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూ.3 వేలు, రూ.1200ల గ్యాస్ సిలిండర్ కేవలం రూ.400లకే అందించనున్నట్లు వివరించారు. పింఛన్ రూ.5 వేలకు, వికలాంగుల పింఛన్ రూ.6 వేలకు రైతుబంధు రూ.16 వేలకు పెండచంతో పాటు ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితిని రూ.15 లక్షలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్నబియ్యం, రూ.5 లక్షల బీమా వర్తింప చేస్తామని భరోసా ఇచ్చారు.సొంత నిధులతో గ్రామ గ్రామాన ఆలయాల నిర్మాణం, సంఘాల అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. అభివృద్ధికి పట్టగట్టేందుకు ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ఎల్లూభాయిబాబు, హారిక, జడ్పీటీసీ అనితలాలయ్య, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు అనిల్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యువజన అధ్యక్షుడు నీరజ్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, సర్పంచ్‌లు గీతమహేందర్, లలితనర్సింలు, అనురాధ రవీందర్‌రెడ్డి, ఇస్తారి, హరిమోహన్‌రెడ్డి, రాచంద్రయ్య, నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామశాఖల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



బొమ్మరాశిపేటలో గజమాలతో మంత్రిని సన్మానిస్తున్న సర్పంచ్ గీతమహేందర్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, పార్టీ శ్రేణులు

## మంత్రికి ఘనంగా స్వాగతం

ఎన్నికల ప్రచారంలో మంత్రి మల్లారెడ్డి పర్యటనకు ప్రజలు, అభిమానులు తండోపతండాలుగా తరలివచ్చారు. బొమ్మరాశిపేటలో అభిమానులు, కార్యకర్తలు గజమాలతో, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. బానసంచా పేల్చడంతో డప్పు దరువుకు తోడు మంత్రి మల్లారెడ్డి స్పీచ్‌కు ఫిదా అయ్యి చిందులేశారు.



ఘట్‌కేసర్‌లోని పలు వార్డుల్లో డప్పు వాయిద్యాలతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు.



నాగారం ప్రధాన రోడ్డులో దుకాణదారులకు కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్‌ఎస్ కరపత్రం అందజేస్తున్న మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, నాయకులు



కీసరలోని ఎస్సీ బస్తీలో మంత్రికి మద్దతుగా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్లు, నేతలు



మేడ్చల్ 23వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ కొడె మహేశ్, నాయకులు



నాగారం 18వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, నేతలు



బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలకు అభివాదం చేస్తున్న మంత్రి



నారాయణపూర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న మంత్రి మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు.



రాంపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ యువ నేత బందెల పరమేశ్, నాయకులు